అన్నదాత పోరును జయప్రదం చేయండి


పిడుగురాళ్లలో వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


రెంటచింతల జెండా చెట్టు సెంటర్లో వైఎస్సార్ విగ్రహం వద్ద అన్నదాత పోరు పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పిడుగురాళ్ల: వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాత పోరును జయప్రదం చేయాలని పార్టీ పట్టణ, మండల కార్యదర్శులు మాదాల కిరణ్, చింతా సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం పోస్టర్లు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.... మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలనలో రైతులు ఎప్పుడు రోడ్డు ఎక్కిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలోపే రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని చెప్పారు. గురజాల పట్టణంలో జరిగే అన్నదాత పోరుబాట కార్యక్రమాన్ని పట్టణ, మండలంలోని ప్రతి కార్యకర్త హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ గార్లపాటి వెంకటేశ్వరరెడ్డి, కౌన్సిలర్ కొక్కెరు శ్రీను, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు చింతల వెంకట జానకి రామయ్య, బీసీ సెల్ మాజీ కన్వీనర్ కందులూరి శివయ్య, బూత్ కన్వీనర్ ఇల్లూరి వెంకయ్య, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ గొట్టిముక్కల మట్టారెడ్డి, మండల మాజీ కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి, నరసింహారావు యాదవ్, వెంకటేశరరెడ్డి పాల్గొన్నారు.

అన్నదాత పోరుకు భారీగా తరలిరావాలి

రెంటచింతల: వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో రైతులకు భరోసా కల్పించేందుకు చేపట్టిన అన్నదాత పోరు కార్యక్రమానికి తరలిరావాలని పార్టీ మండల అధ్యక్షులు గొట్టం బ్రహ్మారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం రెంటచింతలలోని జెండా చెట్టు సెంటర్లో వైఎస్సార్ విగ్రహం వద్ద అన్నదాత పోరు వాల్ పోస్టర్లను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని రైతుకు మద్దతుగా యూరియా కొరతపై అన్నదాత పోరు అనే నిరసన కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ తలపెట్టినట్లు వెల్లడించారు. గురజాల ఆర్డీఓ కార్యాలయం వద్ద తలపెడుతున్న ఈ నిరసన కార్యక్రమాన్ని శాంతియుత నిరసనకు మండలంలోని రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఎన్.భాస్కర్‌రెడ్డి, సర్పంచులు జి.శ్రీనివాసరెడ్డి, ఎం.చంద్రం, ఎంపీటీసీ గాలి ప్రతాప్‌రెడ్డి, పార్టీ నాయకులు ఏరువ ప్రతాప్‌రెడ్డి, కొక్కెండ్ల బ్రహ్మం, పేర్ల ముత్తయ్య, తుమ్మా ఇన్నారెడ్డి, యర్రెద్దు శ్రీనివాసరెడ్డి, గొట్టం భాస్కర్‌రెడ్డి, గుజ్జుల సైదారెడ్డి, పులికోటి రెడ్డి, నాగేశ్వరరావు, గుండా కిశోర్, తిరుపతి రావు, ఆదూరి సాగర్‌మల్లరెడ్డి, కర్నాటి గోపి, విజ విజయ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

అన్నదాత పోరుకు తరలిరండి..


కొత్తపల్లిలో అన్నదాత పోరు పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

మాచర్ల రూరల్: మండలంలోని కొత్తపల్లిలో పార్టీ మండల అధ్యక్షులు కొండా శివలింగరాజు నేతృత్వంలో అన్నదాత పోరు పోస్టర్లను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతురెడ్డి కోటిరెడ్డి మాట్లాడుతూ రైతులకు మద్దతుగా మంగళవారం అన్నదాత పోరుకు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచి ఓరుగంటి జయప్రకాష్‌రెడ్డి, రైతు విభాగం అధ్యక్షులు ఆరికట్ల పున్నారెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు అప్పిరెడ్డి సాంబశివారెడ్డి, నాయకులు గొబ్బూరి ఆదెయ్య, తిప్పారెడ్డి గోపాలరెడ్డి, గట్ల హనిమిరెడ్డి, ఓరుగంటి జయభారత్‌రెడ్డి, గోగిరెడ్డి హనిమిరెడ్డి, ఓరుగంటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

అన్నదాత పోరు వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ


అన్నదాత పోరు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కారెంపూడి: యూరియా కొరతపై గురజాల రెవెన్యూ డివిజనల్ కార్యాలయం వద్ద మంగళవారం వైఎస్సార్ సీపీ తలపెట్టిన అన్నదాత పోరు పోస్టర్‌ను పార్టీ నాయకులు సోమవారం ఆవిష్కరించారు. స్థానిక కోట బురుజు వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద పోస్టర్‌ను విడుదల చేశారు. ముమ్మరంగా ఖరీఫ్ సాగు పనులతో పాటు వరి నాట్లు జరుగుతున్నా రైతులకు యూరియా దొరకని పరిస్థితిని చూస్తున్నామని యూరియా కొరత సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్‌సీపీ తలపెట్టిన ఆందోళనకు రైతులు భారీగా తరలి రావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఐదేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో ఏనాడు కూడా ఎరువుల కొరత అనేది లేకుండా రైతులు సంతోషంగా ఉన్నారని రైతు భరోసా కేంద్రాల ద్వారా స్వగ్రామాలలోనే ఎరువుల సరఫరా చేశారని నేడు వ్యయ ప్రయాసలకోర్చి అదే ఎరువుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి తలెత్తిదని సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు.

నేడు గురజాలలో అన్నదాత పోరు

గురజాల: వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్నదాత పోరు కార్యక్రమం మంగళవారం నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ కొమ్మినేని బుజ్జి, పట్టణ కన్వీనర్ కె.అన్నారావు తెలిపారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్దకు ఉదయం 9 గంటలకు రైతులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు. అక్కడ నుంచి ర్యాలీగా బయలుదేరి రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పాల్గొంటారన్నారు.

వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేయాలి


పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అభినందిస్తున్న నాయకులు, కార్యకర్తలు తదితరులు

మాచర్ల: వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అభిమానులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చి సోమవారం సన్మానించారు. కారంపూడి, రెంటచింతల, దుర్గి, మాచర్ల రూరల్, వెల్దుర్తి మాచర్ల పట్టణంలోని కార్యకర్తలు, అభిమానులు పీఆర్కేను కలిసి శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన తరలివచ్చిన పార్టీ శ్రేణులనుద్దేశించి మాట్లాడుతూ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. మండల కమిటీల నేతలు ప్రజల్లో విస్తృతంగా తిరిగి వైఎస్సార్ సీపీ చేసిన పథకాలు గురించి వివరించాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ముందుకు వెళ్లి 2029లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చేలా అందరూ కృషి చేయాలని చెప్పారు.

క్లుప్తంగా

ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి



మాచర్ల: వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా జాగ్రత్తలు తీసుకోవాలని మాచర్ల ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.పి.చారి సోమవారం కోరారు. వర్షాలు ఎక్కువగా పడుతుండడంతో నీటి నిల్వలు ఉండి దోమలు పెరుగుతున్నాయన్నారు. దీంతో మలేరియా, డెంగీ, చికున్ గున్యా జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకుని, నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆస్పత్రిలో 24 గంటలూ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. జ్వరాలు వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు.

దివ్యాంగులకు సేవ చేయడం మంచి పరిణామం



మాచర్ల: ప్రపంచ ఫిజియోథెరపి దినోత్సవం సందర్భంగా స్థానిక డీఎస్ఆర్ ఫిజియో క్లినిక్ ఆధ్వర్యంలో పట్టణంలోని సూర్యకిరణ్ దివ్యాంగుల పాఠశాలలో ఫిజియో థెరపి క్యాంపు, రోటరీ క్లబ్ మాచర్ల సహకారంతో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు తుమ్మల సత్య ప్రసాద్ మాట్లాడుతూ దివ్యాంగులకు సేవ చేయడమంటే దేవుడికి సేవ చేసినట్లే అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆలేటి కోటేశ్వరరావు, సభ్యులు గోనుగుంట్ల రామ్మూర్తి, చెరుకూరి నరసింహారావు, పఠాన్ నాగురువలి, తిర్లిక శ్రీనివాస రావు, కోనేరు శంకర్, అన్నపురెడ్డి నాగార్జున రెడ్డి, జె.వి.కె.ఎస్.ప్రసాద్, నరసింహారావు, కూరపాటి శ్రీనివాస రాజు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లాకు జాషువా పేరు పెట్టాలి..



మాచర్ల రూరల్: పల్నాడు జిల్లాకు నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా పేరు పెట్టాలని దళిత బహుజన సేవా సంఘం అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ కోరారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో దళిత బహుజన భీమ్ సేన అధ్యక్షులు పేరుపోగు జార్జి, కళాకారుల సంఘం అధ్యక్షులు జెట్టిపాలెం వెంకటేష్, అప్పారావు, మరియదాసు, కడియం అన్నారావు, పశువేముల గ్రామ సర్పంచ్ కర్రా చిన రంగయ్య, ఎంసీపీఐ యూ డివిజన్ కార్యదర్శి మాచారపు నాగేశ్వరరావు, కందుల రవి కుమార్, అబ్దుల్ కలాం సేవా సమితి అధ్యక్షులు షేక్ పాషావలి, నాగెండ్ల వెంకట నారాయణ, మాచర్ల రామారావు, గురవయ్య, చెన్నకేశవులు పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్ డి.కిరణ్ కుమార్ వినతిపత్రం అందజేశారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

మాచర్ల: చంద్రగ్రహణం ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం కల్లా ముగియడంతో పట్టణంలోని అన్ని దేవాలయాలు ఉదయం 6 గంటలకు తెరిచి శుభ్రం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతూరులోని శివాలయంలో అర్చకులు భరణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంభరాశి వారు చంద్రగ్రహణం ప్రభావంతో దానాలు చేశారు.

రసాయనిక ఎరువుల వాడకంపై అవగాహన ఉండాలి



కారెంపూడి: రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని సేంద్రియ ఎరువులను ఎక్కువగా వాడాలని తహసీల్దార్ వెంకటేశ్వర్లు సూచించారు. మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో సోమవారం సాయంత్రం అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సత్రం సెంటర్‌లో ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, ఏఓ నరసింహారావు తదితర అధికారులు రైతులనుద్దేశించి మాట్లాడారు. రసాయనిక ఎరువులు ఎక్కువగా వాడకం వలన భూమికి వచ్చే అనర్థాలను వివరించారు. యూరియా కొరత సమస్యను అధిగమించడానికి నానో యూరియాను పిచికారి చేసుకోవాలని సూచించారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం


జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు పొందిన రాజశేఖర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

దాచేపల్లి: క్రమశిక్షణతో విద్యను అందించి భావి భారత పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దుతామని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మందా రాజశేఖర్ అన్నారు. స్థానిక బీసీ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రాజశేఖర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డును పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, స్థానికులు రాజశేఖర్‌ని శాలువా పూలదండలతో సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ.. ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందటం తన బాధ్యతను మరింతగా పెంచిందన్నారు. ఈ ప్రోత్సాహంతో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు తనవంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్.రాంబాబు, ఉపాధ్యాయులు సోము వెంకట రమణ, దాసరి కొండలు, అంగన్వాడి కార్యకర్త అనూరాధ పాల్గొన్నారు.

కారెంపూడిలో వైద్య శిబిరం

కారెంపూడి: స్థానిక ఇందిరా నగర్ కాలనీలో కారెంపూడి పీహెచ్‌సీ డాక్టర్లు వైద్య సిబ్బంది సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆ ప్రాంతంలో అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు వైద్య ఆరోగ్య శిబిరంలో పీహెచ్‌సీ డాక్టర్లు రమ్య, లక్ష్మీమానిక సేవలందించారు. పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. దోమలు ప్రబల కుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తొట్లలో కాని గుంతల్లో కాని నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఇదిలా ఉంటే పారిశుద్ధ్యం అధ్వానంగా ఉన్న కాష్టాలగడ్డ ఇతర కొన్ని ప్రాంతాలలో పంచాయతీ కార్మికులు ఆ ప్రాంతాలలో ఉన్న చెత్తకుప్పలను తొలగించారు. డ్రెయినేజీలను శుభ్రం చేశారు.

యూరియాను సక్రమంగా రైతులకు ఇవ్వాలి


తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్‌కు వినతిపత్రం అందిస్తున్న సీపీఐ నాయకులు

దాచేపల్లి: రైతులకు అవసరమైన యూరియాను సకాలంలో అందించాలని సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం దాచేపల్లి తహసీల్దార్ జి.శ్రీనివాస్ యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. రమణారెడ్డి మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన అన్ని రకాల యూరియా ఇవ్వాలన్నారు. యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించకుండా చూడాలని విన్నవించారు. నకిలీ పురుగు మందుల బారి నుండి కాపాడాలని కోరారు. ఎరువులు, పురుగుమందు అధిక ధరలకు అమ్మకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కొమెరా వెంకట్రావు, నాయకులు మురికిపూడి సరవయ్య, షేక్ హుస్సేన్, రామయ్య, ఆనంద్ కుమార్, కొల్లూరి నరసింహారావు, తెలనాకుల సత్యనారాయణ, తమ్మిశెట్టి శ్రీరాములు, మీసాల రాజశేఖర్, లంక శాంతి పాల్గొన్నారు.

రైతులకు సకాలంలో యూరియా అందించాలి

పిడుగురాళ్ల: రైతులకు సకాలంలో యూరియాతో పాటు పలు రకాల ఎరువులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) పిడుగురాళ్ల శాఖ కార్యదర్శి అక్కినపల్లి బాలయ్య ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సోమవారం గ్రీవెన్స్‌లో తహసీల్దార్ జె.మధుబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ... ఖరీఫ్ పంటకాలం ప్రారంభమయాయని, రెండు నెలలుగా కావస్తున్నా ప్రభుత్వం మండలంలోని రైతులకు సబ్సిడీపై యూరియాను అందించలేకపోతుందని అన్నారు. అదేవిధంగా నకిలీ విత్తనాలు, పురుగు మందుల అమ్మకాలు జరక్కుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు షేక్ కరిముల్లా, ఆలకుంట శ్రీనివాసరావు, ఫణిదం కోటేశ్వరరావు, జానపాడు సైదా తదితరులు పాల్గొన్నారు.

కారెంపూడి: యూరియా సమస్యను పరిష్కరించాలని సీపీఐ నాయకులు తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. మండల శాఖ కార్యదర్శి షేక్ సైదా ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతులకు యూరియా అందించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఖరీఫ్ పంటల సాగు ముమ్మరంగా జరుగుతున్న తరుణంలో రైతులకు యూరియా దొరకని పరిస్థితి దాపురించిందన్నారు. ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారం చేయాలని కోరారు.

అక్షరాస్యతే అభివృద్ధికి మూలం



నకరికల్లు: అక్షరాస్యతే అభివృద్ధికి మూలమని ఎంపీడీవో సురేష్ అన్నారు. 59వ అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవాన్ని నకరికల్లులో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరక్షరాస్యులు అక్షరాలు నేర్చుకోవడం ద్వారా జీవితంలో అభివృద్ధిని సాధించవచ్చని సూచించారు. సంపూర్ణ అక్షరాస్యత సాధించే దిశగా అన్నిశాఖల సిబ్బంది కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటి ఎంపీడీవో కేవీ శివప్రసాద్, ఏపీవో ప్రసాద్, ఏపీఎం సమాధానం, వయోజన విద్య సూపర్‌వైజర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

జెడ్పీ హైస్కూల్‌లో..

అమరావతి: అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవాన్ని సోమవారం స్థానిక జెడ్పీ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు శ్రీ లక్ష్మణ రాజు మాట్లాడుతూ.. విద్యాదానం మహాదానం అని, చదువును ఎవరూ దొంగిలించలేరని, ప్రతి ఒక్కరూ అక్షరాస్యులై దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. విద్యను నేర్చిన వారు తమ కాళ్లపై తాము స్వతంత్రంగా నిలబడగలరని అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్లకార్డులను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కె.వి.రమణ పాల్గొన్నారు.